కథ

# అభ్యుదయం

జానకిరామయ్య క ంపౌండ్ వాలుమీద నుండి ఫ్యాక్టరీ వంక చూశాడు. సాయంకాలం సూర్యు డి నుండి ఏటవాలుగా పడుతున్న కిరణాల కాంతిలో తడిసిపోతూ ఫ్యాక్టరీ వి లమిలా మెరుస్తోంది. తెల్లటి పొగగొట్టం ఆకాశంలో వదు ల్తున్న పొగ మేఘాలలో కలిసిపోతోంది. ఆవరణ అంతా చెట్లు చేమలతో పచ్చగా వుంది.

''ఈ ఫ్యాక్టరీ ఎంతమందికి ఉపాధి చూపిస్తోందో?''. మెచ్చుకోలుగా అన్నాడు జానకిరా యయ్య.

అతడి మిత్రుడు గోవిందరావ అన్నాడు ''ప్రజల అవస రాల కోసం సరుకుని ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీలు అభ్యుదయా నికి సంకేతాలు. దేశంలోఉత్పత్తి ంగంలో ఎన్ని ఫ్యాక్టరీలు వెలిస్తే దేశం అంత అభ్యుదయం ధిస్తుంది.''

జానకిరామయ్య సాలోచనగా గోవిందరావుని అడిగాడు ''నిజమే! అన్ని రంగాల్లోనూ దే లో అభ్యుదయం కనిపి స్తుంది. ఒక్క మనుషుల మనస్సు తప్ప.''

''దేని గురించి నువ్వు మాట్లా తున్నావు?''

''అదే వరకట్నం అంటూ సా తున్న ఈ దురాచారం గురించి.''

గోవిందరావు అన్నాడు ''అ ను. ఇది దురాచారమే. దాన్ని వ్యతిరేకించే వ ళ్ళు కొంత మంది మన దేశంలోనూ ఉన్నారు ఈ రాజా రావు కూడా అలాంటి వాడే. మన అదృష్టం కలిసివస్తే ఈ సంబంధం కుద ుతుంది. అంతా మంచే జరుగుతుందని ఆశ ం.''

★★★

జానకిరామయ్య ఏదో ఆఫీ సులో పనిచేస్తూ రిటైర య్యాడు. రిటైరవక ముందే ఇ ద్దరు ఆడపిల్లల పెళ్ళిళ్ళు చేశాడు. రిటైరయ్యాక చేతికందిన సొమ్ముతో మూడో కుమార్తెకు పెళ్లి సంబంధం చూస్తున్నాడు. ఇప్ పటికే కట్నం చాలలేదంటూ చాలామంది వెనుదిరిగారు. పరిస్థి ఇలా వుండగా అనుకో కుండా అతడి భార్య పార్వతమ్మ వెన్నులో నొప్పి మొదల యింది. పట్నంలో పెద్దాసుపత్రిలో చూపించాడు. అర్జంటుగా ఆపరేషన్ చేయకపోతే కాళ్ళు రెం డూ చచ్చుబడిపోతాయని అక్కడి డాక్టర్లు చెప్పారు. అటు ఆ ఆపరేషన్ కోసం డబ్బు ఖర్చు పెట్టేస్తే కుమార్తె పెళ్లికి, కట్నా నుకలకు ఏమీ మిగలదు. ఇలాంటి సమయంలో అతడి మిత్రు డూ, ఒకప్పటి సహోద్యోగి అయిన గోవిందరావు ఒక సంబంధం గురించి చెప్పాడు. పెళ్లి కొడుకు ప్రక్కనేవున్న టౌన్లో ఫ్యాక్టరీ పని చేస్తున్నాడనీ, పేరు రాజారావు అనీ, కట్నకానుకలు వ్య తిరేకించేవాడనీ ఇలా...

ఆ రోజు అతడి గురించి వ కబు చేద్దామనే ఫ్యాక్టరీకి వెళ్లాడు జానకిరామయ్య.

★★★

ఇంతలో ఫ్యాక్టరీ సైరను కూత వినిపించింది.

కార్మికులు ఒక్కొక్కరూ సెక్యూ రిటీ గేటులోనుండి బయ టకు వస్తున్నారు. ''అదిగో అత డే రాజారావు'' అన్నాడు గోవిందరావు అందులోవున్న ఒక వ్య క్తిని చూపించి. తర్వాత ఆ దిశగా వెళ్లాడు.

''ఇప్పుడు నీకో వ్యక్తిని పరిచ యం చేద్దామని వచ్చాను'' అంటూ జానకిరామయ్యను పరిచ యం చేశాడు.

రాజారావు సైకిల్ స్టాండువేసి వినయంగా నమస్కరిం చా డు.

గోవిందరావు జానకిరామయ్య గురించి క్లుప్తంగా చె ప్పాడు. చివర్లో అన్నాడు ''ప్రస్తుతం ఈయన మూడో కు మార్తె పెళ్ళికి సిద్ధంగా వుంది.''

''మీరు నాకేదో పెళ్ళి సంబంధం గురించి మాట్లాడ్డానికొ

ఆ రోజు రాజారావు పెళ్లిచూపుల కని వచ్చాడు. తాంబూలాలు పుచ్చేసు కున్నారు కూడా. కానీ అతడి దగ్గర నుండి మరే కబురూ లేదేమిటి? తను కూడా ఈ ఆపరేషన్ వ్యవహారంలో పడి అంతా ఒక కొలిక్కి వచ్చాకే వాళ్లకు తెలుపుదామని ఇన్నాళ్ళూ ఉత్తరం రాయలేదు. మరి రాజారావు తమ యోగక్షేమాల గురించి ఒక్కసారైనా వాకబు చేయవచ్చుగా. మనసు ఏదో కీడు శంకించసాగింది.

చ రా?'' అన్నాడు రాజారావు.

''అవును. నువ్వు సరేనంటే మీ ఇంటికొచ్చి మీ తల్లిదం డ్రు తో మాట్లాడతాం. పిల్ల సలక్షణంగా వుంటుంది. అ మలో సందేహమేమీలేదు. పేరు శ్రీదేవి'' అన్నాడు గోవిం దరావు.

రాజారావు అడ్రెస్ చెప్పాడు. తర్వాత వారితో వస్తానంటూ సెలవు తీసుకుని వెళ్లిపోయాడు.

జానకిరామయ్య గోవిందరావుతోసహా బస్సెక్కి ఇంటికి చేరాడు. ఇంట్లో భార్యకు విషయమంతా చెప్పాడు. ఆ రాత్రి అతడి మనస్సంతా కొత్త ఉత్సాహంతో నిండిపోయింది.

పది రోజులు గడిచాయి.

ఈ పది రోజుల్లో జానకిరామయ్య రాజారావు ఇంటికి వెళ్లి అతడి తల్లిదండ్రులను పెళ్లిచూపులకు ఆహ్వానించడం, వారం దాటి రావడం, శ్రీదేవిని చూడడం జరిగిపోయాయి.

రాజారావుకు శ్రీదేవి నచ్చింది. శ్రీదేవికి రాజారావు నచ్చాడు.

జానకిరామయ్య రాజారావుని పక్కన తన ఆర్థిక పరిస్థితినీ, భార్యకు వున్న అనారోగ్య అర్జంటుగా ఆపరేషన్ చెయ్యాల్సిన పరిస్థితినీ రించి చెప్పాడు.

అంతా విన్నాక రాజారావు అన్నాడు ''మీ సమస్యను అర్థం చేసుకోగలను. మీ అమ్మాయి నాకు నచ్చింది. అమె కూడా నేను నచ్చితే కట్నకానుకలేమీ తీసుకోకుండానే పెళ్లి కుంటాను. పెళ్లి ఏ గుళ్లోనో తక్కువ ఖర్చుతో జరిపించ హంగూ, ఆర్భాటాలు అవసరంలేదు. వృధా ఖర్చు కాసేపాగి మళ్లీ అన్నాడు ''మా అక్కల పెళ్లిళ్లకు కట్నా కుని మేము చాలా మనస్తాపానికి గురయ్యాం. అటువంటి స్థితి నా భార్య పుట్టింట్లో రాకూడదని నా ఉద్దేశ్యం. మీ వున్న సొమ్ముతో మీ శ్రీమతికి ఆపరేషన్ చేయించండి. కోలుకోవాలని కోరుకుంటున్నాను.''

జానకిరామయ్య అతడి చేతులు పట్టుకుని అన్నా ''బాబూ! నేను చాలా అదృష్టవంతుడ్ని. నీలాంటి అభ్యుదయ భావాలుగల వ్యక్తి భర్తగా లభించడం మా అమ్మాయి అదృష్టం కూడా.''

మరో మంచిరోజు వెతుక్కోవడం ఎందు కని ఆ రోజే తాంబూలాలు కూడా పుచ్చేసుకున్నారు. మగపెళ్లివారిని ఎం ఆనందంతో సాగనంపాడు జానకిరామయ్య.

పెళ్లి ముహూర్తాలు మరో రెండు నెల దాకా లేవని తెలిసింది. కుమార్తె సంబంధం ఎలాగూ కుదిరిపోయింది కాబట్టి భార్యకు జరగవలసిన ఆపరేషన్ గురించి ఆలోచించాడు.

మర్నాడే పార్వతమ్మను పట్నంలో హాస్పిటల్లో జాయిన్ చేయడం జరిగింది. డాక్టర్లు ఆమెను పరీక్షించి అన్నారు ''ఇంకొన్ని రోజులు ఆలస్యం చేస్తే ఆపరేషన్ చేసినా ప్రయో జనం ఉండేదికాదు. ఇప్పటికైనా తీసుకొచ్చారు నయం.''

ఆపరేషన్ విజయవంతంగా జరిగింది. పార్వతమ్మ కో లుకుని ఇంటికి తిరిగొచ్చేసరికి ఒక నెలరోజులు పట్టింది. ఈ రోజుల్లో పెద్ద కూతురు, రెండో కూతురు వచ్చి సపర్యలు చేసి వెళ్లారు. ఆమె ఇప్పుడు ఏ బాధా లేకుండా హాయిగా తిరుగు తోంది.

జానకిరామయ్యకు ఆనందంగానే వుంది. కానీ ఎప్ప ట్నుండి అతడికో అనుమానం పట్టి పీడించసాగింది. ఆ రోజు రాజారావు పెళ్లిచూపులకని వచ్చాడు. తాంబూలాలు పుచ్చేసు కున్నారు కూడా. కానీ అతడి దగ్గర నుండి మరే కబురూ లేదే మిటి? తను కూడా ఈ ఆపరేషన్ వ్యవహారంలో పడి అంతా ఒక కొలిక్కి వచ్చాకే వాళ్లకు తెలుపుదామని ఇన్నాళ్ళూ ఉత్తరం రాయలేదు. మరి రాజారావు తమ యోగక్షేమాల గురించి ఒక్కసారైనా వాకబు చేయవచ్చుగా. మనస్సు ఏదో కీడు శంకిం చసాగింది. తను స్వయంగా వెళ్లి విషయాలన్నీ విపులంగా చెప్పి రాజారావు వివరాలు తెలుసుకుందామనుకున్నాడు. కానీ మనసెందుకో ఒప్పుకోలేదు. ఉత్తరమే వ్రాద్దామనుకున్నాడు.

రాజారావుకి ఉత్తరం రాసి జవాబు కోసం నిరీక్షించసా గాడు.

అయిదు రోజులు గడిచాయి.

ఆరో రోజున పోస్టుమాన్ ఒక కవరు అందించాడు. దా

కుతూ చేతులతో అది తెరిచి చదవన గాడు. అది రాజారావు నుండి

జానకిరామయ్యగారికి నమస్కార లు!

మీ ఉత్తరం అందింది. పెళ్ళి చూపులనాటి నుండి ఇన్నాళ్ళూ మీతో ఏ విధమైన సంబంధ లేకుండా ఉండడానికి కారణం- మా తండ్రిగారికి క్రింద నెలలో గుండెపోటు వచ్చింది. పెద్దాసుపత్రిలో ఇంటెన్సివ్ క్ యూనిట్‌లో చేర్పించాము. ఒక వారం రోజులు చావు బ్ర కుల సమస్య. ఎలాగైతేనేం చివరికి కోలుకున్నారు. కానీ మ విషయం తెలిసింది. ఆయనకు బైపాస్ ఆపరేషన్ అవస ని డాక్టర్లు చెప్పారు. అది మరో నెలరోజుల్లో చేయించకపో మళ్ళీ గుండెపోటు రావచ్చనీ, ఈసారి అలా వస్తే ఆయన బ్రత షం కష్టమనీ అన్నారు. బైపాస్ ఆపరేషన్‌కు డెబ్బై వేల రూ యలపై చిలుకే అవుతుంది. అంత సొమ్ము మా దగ్గరలేదు ఏం చేద్దాం అన్న ఆలోచనలో వుండగా నాకు మరో పెళ్లి సం ధం వచ్చింది. కట్నం డెబ్బైవేలదాకా ఇస్తామన్నారు. నా త కి ఆపరేషన్ చేయించాలి అన్న కోరిక నన్ను ప్రక్కత్రోవ ప ంచింది. అవసరం నా ఆదర్శాన్ని ప్రక్కకు నెట్టింది. కట్నం స్తామన్న ఆ సంబంధం వాళ్ళను వచ్చి మాట్లాడుకోవాల్సింది కబురు పెడదామన్న నిర్ణయానికి వచ్చాను. ఇందుకు మీరు న్ను క్షమించాలి.''

జానకిరామయ్య ఆ ఉత్తరాన్ని మ చదవలేదు. చేతివ్రేళ్ళ సందులోంచి అది జారి క్రిందపడింది

''ఏమిటండీ అది?'' పార్వతమ అడుగుతూ తీసి చదివింది. వారిద్దర్నీ గమనిస్తున్న శ్రీదేవి ఉత్తరాన్ని చదవలేదు. ఆమెకి అర్థమయింది ఈ సంబం ం తప్పిపోయిందని. వంటింట్లో చెమ్మగిల్లిన కళ్లు వత్తుకుం ా కూర్చుంది.

ఇంట్లో ఎవరూ మాట్లాడ్డంలేదు.

అంతా నిశ్శబ్దం.

సరిగ్గా అదే సమయానికి వీధిల ఎవరో వచ్చిన అలికిడి అయింది. అందరూ అటు చూశా . వచ్చింది ఇంకెవరో కాదు, రాజారావే!

ఉత్తరం రాసి వెనకాలే ఆ వ్యక్తి ళ్లీ వచ్చినందుకు ఆశ్చర్యపోతూ జానకిరామయ్య అన్నాడు 'రా నాయనా. వచ్చి కూర్చో!''

రాజారావు వచ్చి కుర్చీలో కూర్చు న్నాడు.

''సంబంధం తప్పిపోవడానికి స్ప మాన కారణాలు చెప్పి పోదామని వచ్చావా బాబూ!'' పార్వత మ్మ అంది.

రాజారావు నిర్వికారంగా ఆమె వ టలు విన్నాడు. విన్నాక ఒక్కక్షణం ఆగి చెప్పాడు.


''నిజమే. నేనా ఉత్తరం వ్రాసి ఉండాల్సింది కాదన్న భావం నాలో కలిగింది. దాన్ని చదివి రంతా కలత చెందుతారన్న భావంతో ఉత్తరం వెనుకాలే ఈ జు నేను వచ్చాను.''

''అంటే ఏమిటి నువ్వంటున్న ?'' జానకిరామయ్య అడిగాడు.

''మా తండ్రి గుండెపోటు నుం బయటపడి హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయ్యే సమయంలో అక్కడి డాక్టర్లు చెప్పిన మాటలు నన్ను తీవ్రమైన సంక్షోభానికి పరి చేశాయి.

''ఏమిటి వారు చెప్పింది?'' అన్నట్టు సందేహంగా చూశాడు జానకిరామయ్య!

''పూర్వం రోజుల్లో ఇలాంటి సులకు పరిపూర్ణమైన చికిత్స అంటూ ఏదీలేదు. ఇప్పుడు బై పాస్ ఆపరేషన్ అంటూ వచ్చి ి. అది చేయించుకున్న రోగి నిర్భయంగా పూర్ణాయుర్దాయ ంతో బ్రతుకుతాడు. సైన్సు సాధించిన ఈ అభ్యుదయా మనిషి వినియోగించుకోవాలన్నారు. పరిస్థితులెలా ఉన్నా ఆపరేషన్ చేయించడానికి వెనుకాడవద్దని వత్తిడి చేశా . అటువంటి సమయంలో ఎవరో మరో సంబ ధం గురించి ప్రస్తావించడం, కళ్ల ముందు కట్నం రూపే ా కనిపిస్తున్న డబ్బు చూసి నేను తొందరపడడం జరిగ యి. కానీ మళ్ళీ ఆలోచించగా నేను చేసిన పొరపాటు తెలిసి ది. నిజమే. సైన్సు నాటికీ నేటికీ ఎంతో అభ్యుదయం చెంద ది. కానీ మనిషి మనసులో అభ్యుదయం లేదు. మనిషిలో భ్యుదయం లేకపోతే సైన్సు ఎంత పురోగతి సాధించినా సమా ంలో పురోగతి ఉండదు. అందుకే క్రిందటిసారి మీతో చెప్పి ట్టు నేను నా ఆదర్శాలకే కట్టుబడి ఉంటానని చెప్పడానికి ప్పుడు వచ్చాను. మీ అమ్మాయిని తప్పకుండా వివాహం చేసు ంటాను. మా నాన్నగారి ఆపరేషన్ ఖర్చులంటారా...ఏ చీఫ్ ినిస్టర్ రిలీఫ్ ఫండ్ కోసమో అప్లై చేస్తాను. లేదా మా మేనేజ్ మెంట్ దగ్గర అప్పుకోసం ప్రయ త్నిస్తాను. ఆయన అదృ ం బాగుండి నా ప్రయత్నాల విజయవంతమయితే ఆయ ఆపరేషన్ జరుగుతుం !''



ఒకవేళ అలా సొమ్ము మకూరకపోతే?'' అన్నాడు జానకిరామయ్య.

అలా సమకూరకపోతే ఈ బైపాస్ ఆపరేషన్లు అవీ కనిపెట్టబ ి కాలంలోనో లేదా ఏ రాతి యుగంలోనో వున్నామనుకుని ృప్తి చెందుతాం. అంతేగానీ మరొకరి జీవితాన్ని ఫణంగా పెట్టి నా తండ్రిని బ్రతికించుకోదలచుకోలేదు'' నవ్వుతూ అన్ ు రాజారావు.

దేవికి నట్టింట్లో అద్దంలో కనిపిస్తూన్న రాజారావు ప్రతిబింబ కాంతిపుంజంలా మెరిసింది.

ాజారావే మళ్లీ అన్నాడు ''ఫ్యాక్టరీలో యంత్రం పాతబడితే ార్చుకుంటాంకదా. అలాగే ఈ సమాజం నడవాలంటే మను ులు పాతబడ్డ భావాలు మార్చుకోవాలి.''

జానకిరామయ్య కళ్ళు చెమర్చాయి.

''నీతండ్రి ఆపరేషన్‌కు కావాల్సిన ఏర్పాట్లకు నా వంతు కృషి కూడా నేను చేస్తాను. నీ నిర్ణయం మాకెంతో ఆనందంగా వుంది.''

రాజారావు ఏమీ మాట్లాడలేదు. అతడి చూపులు శ్రీదేవి కోసం వెదుకుతున్నాయి. జానకిరామయ్య అతడిని విశ్లేషించు కోసాగాడు.

''ఈ యువకుడు సమాజం గురించి మాట్లాడుతు న్నాడు. అవసరానికి, ఆదర్శానికి మధ్య సంఘర్షణ వచ్చిన ప్పుడు ఇతడు ఆదర్శంవైపే స్పందించాడు. ఈ స్పందన ప్రతి యువకుడిలోనూ కనిపించినప్పుడే ఈ వరకట్నం అనే దురాచారం రూపుమాసిపోతుంది. అదే నిజమైన అభ్యుదయం.''

జానకిరామయ్య అభ్యుదయం గురించి ఇంకా ఆలోచిస్తూనే ఉన్నాడు. ★

డా. బి.ఎస్.ఎన్.మూర్తి